ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 26
సంచిక : 135
పేజీలు : 3
గురువారం, ఫిబ్రవరి 05, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## ప్రశాంత వాతావరణంలో
# మున్సిపల్ ఎన్నికలు
### -పోలీస్ అధికారుల సమావేశంలో ఎస్పీ

**టీ మీడియా ,ఫిబ్రవరి 4,భద్రాద్రి కొత్తగూడెం :**మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఇందులో భాగంగానే జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొత్తగూడెం కార్పొరేషన్,ఇల్లందు,అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125 మరియు 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు.మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికల పోటీలో నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు,మద్యం,ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి,పాల్వంచ సీఐ సతీష్,ఇల్లందు సీఐ సురేష్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.


## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా ,ఫిబ్రవరి 4,ఎర్రుపాలెం :**మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య వసతులతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో బుధవారం తనిఖీలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. మాతృశిశు సంరక్షణ, అత్యవసర వైద్యం, సాధారణ చికిత్సలు, ల్యాబ్ సేవలు తదితర అన్ని సదుపాయాలు ఈ కేంద్రంలో

మిగతా 3లో

# విచిత్ర పొత్తులు





### అక్కడవారితో -ఇక్కడ వీరితో
-ఒక్కో చోట ఒక్కో పార్టీతో జట్టు
-పురఎన్నికల వేళ మారుతున్న సమీకరణాలు

**టీ మీడియా ,ఫిబ్రవరి 4, ఖమ్మం బ్యూరో:** పార్టీల సిద్ధాంతాలు ఏవైనా కావొచ్చుగాక, విధానాలు ఎలాగైనా ఉండొచ్చుగాక నాయకుల అంతిమ లక్ష్యం మాత్రం రాజకీయంగా లబ్ధి పొందడమే. ఎన్నికల ఫలితాల్లో తమ పార్టీ జెండా ఎగరవేయడమే. అందుకోసం అవసరమైతే వారి వ్యక్తిగత ఎజెండాలు పక్కన పెడతారు. సైద్ధాంతిక వ్యతిరేకులతో చేతులు కలుపుతారు. పురపాలక ఎన్నికలు సైతం అందుకు మినహాయింపేమీ కాదని చేబుతున్నాయి తాజా రాజకీయ పరిస్థితులు.రాజకీయ అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎవరితోనైనా సర్దుకుపోయేందుకు, పొత్తులతో హత్తుకోవడానికి నాయకత్వాలు స్థానిక నేతలకు పూర్తి స్వేచ్ఛనిస్తుంటాయి. దీంతో ఊహించని విధంగా పొత్తులు పొడుస్తుంటాయి. మరికొన్నిసార్లు చిత్రమైన కూటములు ఏర్పడుతుంటాయి. ఆయా పార్టీల నాయకుల మధ్య అంతర్గత అవగాహనలూ ఏర్పడుతుంటాయి. తాజాగా మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అలాంటి తాత్కాలిక ఒప్పందాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలోనే వామపక్షాలు ఒక్కోచోట ఒక్కో పార్టీతో జత కడుతున్నాయి.

కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎన్నికల ఫలితాల అనంతరం మేయర్ పీఠం దక్కించుకొనే అంశంలో ఓ జాతీయపార్టీ, ప్రాంతీయ పార్టీల మధ్య అవగాహన కోసం అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయటం లేదుగానీ ఫలితాల తర్వాతే కలవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపాలిటీలో ఓ జాతీయ పార్టీ, ప్రాంతీయ పార్టీ అంతర్గతంగా అవగాహనతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. ఈ పార్టీలు కూడా బహిరంగంగా పొత్తు పెట్టుకోకపోవడం గమనార్హం.

**ఉమ్మడి నల్గొండ జిల్లా**

భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరులలో బీఆర్ఎస్ సీపీఐ, సీపీఎం పార్టీలతో పొత్తు పెట్టుకుంది. చౌటుప్పల్, మిర్యాలగూడ, నల్గొండ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ సీపీఎంతో జత కట్టింది. హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీపీఎం, సీపీఐలతో కోదాడలో సీపీఐ, తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నాయి. సూర్యాపేట ప్రాంతంలో మాత్రం ఎలాంటి పొత్తులు లేవు.

మిగతా 3లో

# అభివృద్ధి చేసి చూపిస్తా
### -మంత్రి పొంగులేటి



**టీ మీడియా ,ఫిబ్రవరి 4, ఖమ్మం రూరల్ :** "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం

మిగతా 3లో

# మాట నిలబెట్టుకున్న సర్పంచ్



**టీ మీడియా ఫిబ్రవరి4, భూర్గంపాడు :** మనసులో మంచి చేయాలనుకుంటే ఆటోమేటిగ్గా మంచే చేస్తారు అదే ప్రస్తుతం మేజర్ గ్రామపంచాయతీ సారపాక గ్రామంలో కనిపిస్తూ ఉంది. గెలిచిన రెండు నెలలలోనే మేజర్ గ్రామపంచాయతీ సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సారపాక గ్రామంలో అభివృద్ధికి బాటలు వేస్తూ ఉన్నారు. అందులో భాగంగా భాస్కర్ నగర్ కు మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. మాట ఇచ్చాడు, మాట ప్రకారమే పనులు చేస్తున్నాడు అనటానికి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న కిషోర్ నాయక్ నిదర్శనమని ఈ ప్రాంత వాసులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు. కిషోర్ గెలుపు సారపాక అభివృద్ధికి మలుపు అనే నినాదం ఆయన ఎన్నికల్లో వినిపించింది, ఇప్పుడు అది కనిపిస్తుంది అనేలా

మిగతా 3లో



## విద్యార్థి చదివేలా ప్రోత్సహించండి

**- అకాడమిక్ ,మానిటరింగ్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి**

**టీ మీడియా ,ఫిబ్రవరి 4, తిరుమలాయపాలెం**: అకాడమిక్ విజిట్ లో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోనీ వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది .మొదట బచ్చోడు , జూపెడ , పైనంపల్లి ,కాకరవాయి, ,సోలిపురం , మంగ్యా తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా జరుగుతున్న కార్యక్రమా ల , అంశాలను పరిశీలించడం జరిగింది. ఉన్నత పాఠశాలలలో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం విద్యార్థులలోని అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం,తరగతి గది లోని బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలించడం జరిగింది.దీనిలో భాగంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి,విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన బోధన అందించడం మరియు విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకై చేయాల్సిన కృత్యాలను వివిధ అంశాలను వారికి సూచించడం జరిగింది. ఈ పర్యటనలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## నోటీసులు ఇచ్చిన మారని తీరు

**టీ మీడియా, ఫిబ్రవరి 4, భూర్గంపాడు :**సారపాక పరిధిలోని తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయతీ ప్రకృతి వనంలో వెలుస్తున్న సమాధులు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశం గా మారింది. ప్రభుత్వం పల్లెల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రకృతి వనం లో సమాధులు ఏర్పాటు చేయగా న్యూస్ కథనాలకు స్పందించిన సర్పంచ్ కృష్ణవేణి గతంలో నోటీసులు జారి చేయడం జరిగింది. నోటీసులు జారీ చేసిన ఐదు రోజుల లోనే మరల బుధవారం రోజున మరొక కొత్త సమాధి ప్రత్యక్షం అవ్వగా, అదేరోజు సోషల్ మీడియా లో వచ్చిన కథనాలకు స్పందించిన పంచాయతీ అధికారులు బుధవారం రోజున సమాధులను తొలగించడం జరిగింది. మళ్ళీ సంబంధిత అధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఇప్పటికే నిర్మించిన సమాధుల పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోక పోతే మళ్ళీ పునరావృతం అవుతుంది అని స్థానికులు మండిపడుతున్నారు.

## .అక్రమ విద్యుత్ మోటర్లు తొలగింపు

**-ఎంపీడీఓ వెంకటేశ్వర రావు**



**టీ మీడియా ,ఫిబ్రవరి 4, పినపాక:** పినపాక మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్‌కు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్లను ఎంపీడీఓ వెంకటేశ్వర రావుతొలగించారు. పినపాక మండలం పాండురంగాపురం , వెంకటరావుపేట, గ్రామాల్లో ఆయన ఇంటింటికి భగీరథ నల్లాలను పరిశీలించారు. ఈ చర్యల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అక్రమ కనెక్షన్లను గుర్తించి తొలగించారు. గ్రామంలో ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రశాంతి, నాగిని, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారుశక్తి ఇచ్చారు..

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

కల్పించనున్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, వైద్య శాఖ ఇ ఇ ఉమామహేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తరగతి గది నుంచే బయట ప్రపంచాన్ని చూడాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**టి మీడియా,ఫిబ్రవరి 4,భద్రాద్రి కొత్తగూడెం:** తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" బూట్ క్యాంప్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ బూట్ క్యాంప్ ద్వారా ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, అనుభవాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి, వారి సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు రూపొందించిన నవకల్పనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో వాద్వానీ ఫౌండేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పీఎం శ్రీ పాఠశాలలు భాగస్వాములుగా వ్యవహరించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాద్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్టడీ టేబుల్స్ పంపిణీ కార్యక్రమం

**టీ మీడియా ఫిబ్రవరి 4, భద్రాచలం టౌన్ :** తాతా గుడి సెంటర్ లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో తాతా గుడి సెంటర్ లోని గ్రంథాలయంలో స్టడీ టేబుల్స్ పంపిణీ కార్యక్రమం చేసారు.భద్రాచలం తాత గుడి సెంటర్ గ్రంథాలయంలో కుర్రాజులగుట్ట స్కూల్ 1984-85వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్టడీ టేబుల్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ సర్పంచ్ పూనెం కృష్ణ. 1984-1985 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి భద్రాచలం గ్రంథాలయం కు వారి వంతుగా స్టడీ టేబుల్స్ ను, ఎగ్జామ్ ప్యాడ్స్ ను కూడా వారి చేతుల మీదుగా గ్రంథాలయ నిర్వహకులు అందజేశారు. నియోజకవర్గంలోని ఎందరో విద్యార్థులు గ్రంథాలయంలో చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ యొక్క చిరు సాయం చేసి ప్రతి ఒక్కరూ గ్రంథాలయం అభివృద్ధికి తమ వంతు సహాయం చేయాలని కోరారు.అనంతరం పూర్వ విద్యార్థులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ ని శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సర్పంచ్ ల వెలుగులు

**టీ మీడియా, ఫిబ్రవరి4, భూర్గంపాడు :** బూర్గంపాడు పంచాయతీ లోని యాదవ బజార్లో గత కొన్ని ఏళ్ల తరబడి చిమ్మ చీకట్లోనే నడుస్తున్నాము, కాలం వెల్లబుచ్చుతూ బతుకుతున్నాము అని, అలాంటి సమయంలో కొత్తగా ఎన్నికైనటువంటి బూర్గంపాడు సర్పంచ్, ఉప సర్పంచ్ లకు యాదవ సోదరులు విన్నవించగా తక్షణమే బూర్గంపాడు సర్పంచ్ ముందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న ఇద్దరు కలిసి వారి స్వహస్తాలతో వీధి దీపాలను అమర్చినారు. అనంతరం యాదవ సోదరులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి మేము ఈ చిమ్మ చీకట్లో నడుస్తూ జీవనం సాగిస్తున్నాము అని, ఎంత మంది సర్పంచులు వచ్చిన వారికి విన్న వించుకున్న ఎవరు కూడా పట్టించుకోలేదు, మా ఏరియా లో వెలుగులు రాలేదు అని, నాయకులకు చెప్పిన ఎవరూ పట్టించుకోలేదు అని స్థానికులు అన్నారు. బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న చెప్పిన వెంటనే స్పందించి వారి స్వహస్తాలతో వీధి దీపాలు అమర్చినందుకు యాదవ సోదరులు, స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసారు.





## శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ వరం

**-నగదు బహుమతులు గెలుపొందండి**

**-మండల విద్యాశాఖ అధికారి వెంకట్**

**టీ మీడియా ఫిబ్రవరి.4 కామేపల్లి** :రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఎస్ ఎస్ సి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మిషన్ ఆసరాగా నిలబడిందని బాగా చదివిన విద్యార్థులకు 2.2 కోట్ల నగదు బహుమతులు అందజేస్తుందని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటకృష్ణ వెల్లడించారు. బుధవారం మండలంలోని కొమ్మినేపల్లి హైస్కూల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ తలపెట్టిన పదవ తరగతి చదువుకో ... అత్యధిక మార్కులు సాధించి నగదు బహుమతులు గెలుచుకునే కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఇది వరం గా మారుతుందని వెల్లడించారు. పేద విద్యార్థుల్లో నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్యా రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ కంపెనీ మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ లో మన మండల విద్యార్థులు భాగస్వాములు అయి స్టేట్ ఫస్ట్, సెకండ్ గా నిలిచి మండలానికి మంచి పేరు రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేద విద్యార్థులను విద్య రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గొప్ప ఆవిష్కరణ చేసిందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాయల బిక్షమయ్య, ఇంచార్జ్ హెచ్ఎం రమ ప్రభ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, కైలాసరావు, భవాని, కవిత, రంజాన్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

**టీ మీడియా ఫిబ్రవరి 4, బూర్గంపాడు :** భూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలోని పంట పొలాల్లో ఒక నక్క పిల్ల పై కుక్కలు దాడి చేసాయి. ఆ కుక్కల దాడి లో నక్క పిల్ల కాలు విరిగింది. నక్క పిల్ల గాయాల పాలవడంతో అది గమనించినటువంటి పోలీసు కానిస్టేబుల్ బానోతు రామకృష్ణ వాటి భారీ నుంచి కాపాడి పశువుల డాక్టర్ వద్దకు తీసుకెళ్లగా, నక్క పిల్లకు కాలు పూర్తిగా దెబ్బతిని కాళు విరగడం తో దానిని పూర్తిగా తొలగించడం జరిగింది.



నక్కపిల్లకు వైద్యం చేయించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అందించి సంరక్షించాలని వారిని కోరగా, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వారి సంరక్షణ లోకి తీసుకొని, నోరులేని మూగజీవాలకు ఆపద వస్తే మన వంతుగా సహాయం చేయాలని వారు అన్నారు. రామకృష్ణ చేసిన సేవని కొనియాడారు. మంచిపని చేసి మానవత్వం చాటుకున్నారని గ్రామ ప్రజలు, ఫారెస్ట్ అధికారులు రామకృష్ణను అభినందించారు.




## శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా ఫిబ్రవరి 4,భద్రాచలం:** భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు (ఏఎస్సార్) కాలనీలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు సున్నం భూలక్ష్మి, జగ్గా కుమారి సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కుంజా ధర్మారావు, కుంజా సంతోష్, సవలం వంశీ, సోడే సావిత్రి, కోడి తులసి, తాటి రుక్మిణిలు ఎమ్మెల్యేకు, ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, వచ్చే నెల మార్చిలో నిర్వహించబోయే మూడు రోజుల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను భక్తుల సహకారంతో ఘనంగా శాంతియుతంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. అలాగే ఈ జాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, యువత తమ సాంప్రదాయ విలువలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై హౌసింగ్ పీడీ పరిశీలన

**టీ మీడియా ఫిబ్రవరి 4,అశ్వాపురం:** మండల పరిధిలోని అశ్వాపురం, గొందిగూడెం, తుమ్మలచెరువు గ్రామపంచాయతీలలో హౌసింగ్ శాఖ పీడీ రవీంద్రనాథ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతంగా అమలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ ,అవగాహన సదస్సు

**టీ మీడియా ఫిబ్రవరి 4, ఖమ్మం బ్యూరో:** జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్లాస్ సొసైటీ వారు మరియు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వారు సంయుక్తముగా నిర్వహించిన అంతర్జాతీయ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు కు శ్రీ రక్ష హాస్పిటల్ యం. డి. డాక్టర్ జి. వెంకటేశ్వర్లు గారు విచ్చేసి సభ్యులకు అవగాహన కల్పించారు. ముందుగా అధ్యక్షులు చంద్రమోహన్ గారు మాట్లాడుతూ క్యాన్సర్ గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో డాక్టర్ జీవి గారు మాట్లాడుతూ ఒకప్పుడు క్యాన్సర్ అంటే వారి జీవితం క్యాన్సల్ అనేవారు ఇప్పుడు మంచి మందులతో వచ్చాయి. క్యాన్సర్ నయమై పోవటానికి ఎక్కువ అవకాశం ఉంది. క్యాన్సర్ అనేదే నొప్పి లేకుండా వచ్చే రోగం. క్యాన్సర్ ఎక్కువగా పొగాకు, మద్యం ధూమపానం, చుయుంగ్ గం, బండ్ల మీద అమ్మే వాళ్లు వాడే ఆయిల్, జింక్ ఫుడ్, జనటిక్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మన లైఫ్ స్టైల్ మార్చికుంటే క్యాన్సర్ వచ్చే అవకాశం వుండదన్నారు. ఇలాగే అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందికార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్ధన్ ఉపాధ్యక్షులు కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి, కొత్త సత్యనారాయణరెడ్డి, మరియు దుగ్గినేని శ్రీనివాసరావు జిల్లా వెంకటేశ్వర్లు, అనాసి రాధాకృష్ణ, గజేంద్రుల నాగేశ్వరరావు,తాతా రాఘవయ్య, ఆకుల గణపతిరాజు, జె. ఉపేందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ కృష్ణయ్య, బుర్లే పుల్లారావు, జాన్ పుల్లయ్య,జి. వెంకటేశ్వర్లు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి పట్టం కట్టండి

**-మల్లి బాబు యాదవ్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 4, ఖమ్మం రూరల్:**మేనిఫెస్టో ప్రకారం మాట తప్పకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వ ఖజానా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి కి పట్టం కట్టిన రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను.. గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం నిమిత్తం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి, గుర్రాలపాడు తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం బుధవారం నాడు మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రియతమ గౌరవనీయులైన మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి కోరిక మేరకు పాలేరు నియోజకవర్గం లోని 12 గ్రామాలలో అభివృద్ధి కోసం ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందని, తొలిసారిగా జరుగుతున్నఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం తధ్యమని, ఆకాంక్షించారు. మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు పథకం, రేషన్ కార్డుల పంపిణీ, లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలు అందరికీ రాజకీయా లకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి వ్యక్తికి చేరేటట్లుగా ప్రభుత్వం పని చేస్తున్నదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం తమ పార్టీ వారికే పని చేసిందని, దాదాపు పది సంవత్సరాలపాటు అరాచక అవినీతి, దోపిడీకి తెలంగాణ గురైందని, మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిబుర్ర మహేష్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, బొల్లం వెంకన్న, దాసరి బుర్రయ్య ఏదులాపురం మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్యక్షులు నెత్తి కొప్పుల గోపరాజు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మాదరబోయిన శ్రీనివాసరావు గజ్జి సూర్యనారాయణ, మెండే వెంకటేష్ బుర్ర రాధాకృష్ణ, బొల్లినేని నవీన్ మరియు తదితర యాదవులు బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి**

**శింగు నర్సింహారావు**

**టీ మీడియా ఫిబ్రవరి 4,ఖమ్మం :** ఈనెల 12న అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. బుధవారం గిరిప్రసాద్ భవన్లో సార్వత్రిక సమ్మెకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శింగు –నర్సింహారావు మాట్లాడుతూ నవంబర్ 21న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడంతో పాటు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకే లేబర్ కోడ్లను తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లలో కార్మికుల సంక్షేమం గురించి ఎక్కడ లేదన్నారు. కార్మికులు పోరాడి –సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పది గంటల పని విధానాన్ని లేబర్ కోడ్ల ద్వారా ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు. ఆరేండ్ల క్రితం –ఆమోదింపజేసిన లేబర్ కోడ్లను ఇప్పుడు అమలు చేయడానికి గల కారణాలు ఏమిటో కార్మికులు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లైమెంట్, జిల్లా –అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సీతామహలక్ష్మి, ఎండి జాకీరుద్దీన్, జిల్లా సహయ కార్యదర్శి పేరబోయిన మోహన్రావు, జిల్లా సమితి సభ్యులు నకిరికంటి కృష్ణ, ముండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విచిత్ర పొత్తులు

**ఉమ్మడి ఖమ్మం**

మధిర, ఏదులాపురం, సత్తుపల్లి, వైరా, కల్లూరులో సీపీఎం బీఆర్ఎస్?తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. కొత్తగూడెం కార్పొరేషన్లో సీపీఐ తెలుగుదేశం కలిసి పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్తో సీపీఎం పొత్తుపెట్టుకుంది. అశ్వారావుపేటలో బీఆర్ఎస్?, తెలుగుదేశం ఒక్కటవ్వగా కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం జత కట్టాయి. ఇల్లెందులో బీఆర్ఎస్?, సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ కూటమిగా మారే చర్చలు తుది దశకు చేరాయి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తోంది.

**అన్ని పార్టీలలో రెబల్స్ బెడద**

ఈ పార్టీ ఆ పార్టీ అనే భేదం లేకుండా అన్ని పార్టీలలో రెబల్స్ బెడద పట్టుకుంది. మంగళవారం విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ చివరి దశ వరకు టికెట్ల తుది నిర్ణయం రాకపోవడంతో చాలామంది అభ్యర్థులు కొన్ని వార్డులలో పార్టీ ఇలా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బరిలో నిలవడం విశేషం. సమయం తక్కువగా ఉండడంతో అదే సమయంలో తుది జాబితా ప్రకటించడంతో ఆయా పార్టీలలో రెబల్స్ బెడద కూడా అత్యధికంగా ఉన్నట్లు తెలుస్తుంది. విత్ డ్రా చేసుకోకపోయినా కొంతమందిని మౌనంగా ఉంచేందుకు ఆయా పార్టీల నేతలతో పాటు అభ్యర్థుల సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు మేధావులు చెబుతున్న మాట.

**సామాజిక మాధ్యమాల్లో**

పురపాలక ఎన్నికల్లో పోటీచేయబోవు ఆశావహులు సామాజిక మాధ్యమాలను తమ ప్రచారాస్త్రాలుగా వాడుకుంటున్నారు. 'నేను మీ అభ్యర్థిని. ఎప్పుడూ సేవకుడిగా మీకు అందుబాటులో ఉంటాను. ఈసారి అవకాశం కల్పించండి. మీ విలువైన ఓటు నాకే వేయండి.' అంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా వాట్సప్? గ్రూపులను ఇందుకు ప్రధాన వేదికగా చేసుకుంటున్నారు. కాలనీ యువత, అభివృద్ధి కమిటీ, కుల సంఘాలు ఇలా తమ వార్డు పరిధిలో ఏ గ్రూపులుంటే ఆ గ్రూపుల్లో తమ ఎన్నికల ప్రచార సందేశాలను పంపిస్తున్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్

చేసిన కిషోర్ నాయక్. గెలిచిన నాటినుండి ప్రతి వార్డులో గల్లీ గల్లీలో తిరుగుతూ అభివృద్ధికి బాటలు వేస్తూ అందరి అభిమానాన్ని పొందుతున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గా పేరు ప్రస్తుతం మారుమోగుతుంది. ఓట్లు అడిగేటప్పుడు హామీలు ఎన్నో ఇస్తారు కానీ వాటిని నిలబెట్టడం అందరికీ సాధ్యం కాదు, కానీ అందుకు భిన్నంగా ఇచ్చిన హామీలే కాకుండా ఇతర పనులు కూడా తన శాయశక్తులా కృషి చేస్తూ, ఈ గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ఏకైక సర్పంచ్ కిషోర్ నాయక్ అని పెద్దలు కొనియాడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా ఆయనకు నీరాజనాలు పడుతూ అభిమానంతో స్వాగతం పలుకుతూ తమ ఇంటి బిడ్డలాగా ప్రతి ఒక్కరూ ఆదరాభిమానాలు అందజేస్తూ ఉన్నారు . అందుకు తగ్గట్టుగానే సర్పంచ్ కూడా తన బాధ్యతను నిర్వహిస్తున్నారు. భాస్కర్ నగర్ లో రహదారులు, డ్రైనేజీలు మంజూరు చేసి పాయం వెంకటేశ్వర్లు గారు నిర్మాణం చేపిస్తున్నటువంటి వాటర్ ట్యాంక్ పనులు పర్యవేక్షణ చేస్తూ ప్రజల అవసరాల కోసం నిత్యం పనిచేస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను అనే మాట మీద నిలబడి పనిచేస్తున్నటువంటి నాయకుడు అందరికీ కావలసిన వాడు అందరివాడు సారపాక సర్పంచ్ అని తన పనితనాన్ని నిరూపిస్తూ ఉన్నాడు అని అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## అభివృద్ధి చేసి చూపిస్తా..

మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

**రావణ కాష్టాన్ని పారద్రోలారు.**

రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

**పార్టీ రంగులు చూడబోం.**

పేదరికమే ప్రామాణికం

సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు.

**డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి**

ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

